క్లుప్తంగా

తంచన్‌గా పింఛన్ పంపిణీ



అమరాపురంలో వృద్ధురాలికి పింఛన్ సొమ్ము ఇస్తున్న వలంటీర్

అమరాపురం: మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం తెల్లవారు జామున నుంచి వలంటీర్లు తంచన్‌గా పింఛన్ పంపిణీ చేశారు. తొలిరోజు దాదాపు 80 శాతం మందికి పింఛన్లు అందించినట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. ఉదయాన్ని పింఛన్ సొమ్ము అందడంతో అవ్వ తాత ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది.

మెనూ ప్రకారం భోజనం వడ్డించండి



అగళి పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ భాస్కర్

అగళి: మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఎంఈఓ భాస్కర్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడ్ ఉన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ పరిశీలకుడి రాక

మడకశిర: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ శనివారం మడకశిరకు వస్తున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈనెల 7న మడకశిరలో జరిగే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రపై స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమై చర్చిస్తారన్నారు. నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్

హిందూపురం టౌన్: హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని 253 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఓల ఆధ్వర్యంలో ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓల పర్యవేక్షణలో శనివారం, ఆదివారం ఓట్ల నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ స్వర్ణలత శుక్రవారం తెలిపారు. కొత్తగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు



మాట్లాడుతున్న ఎస్‌బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్

హిందూపురం టౌన్: బాల్య వివాహాలతో ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా తీవ్ర ఒత్తిడికి గురవుతారని ఎస్‌బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డి రమణమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ, రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థినులు చిరుతిండ్లు మానేసి రక్తహీనతను పెంచే ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయే అవకాశమందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళి మోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతి, అనిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాడి ఆవుల అపహరణ

మడకశిరరూరల్: దిన్నెమీదపాళ్యంలో ఇంటి వద్ద షెడ్‌లో కట్టి వేసిన మూడు పాడిఆవులను గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈమేరకు శుక్రవారం బాధిత రైతు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనతో దాదాపు రూ.2.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



బోల్తా పడిన కారు

మడకశిరరూరల్: ఆమిదాలగొంది వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టి బోల్తా పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదంలో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు.

మోసకారి ‘బాబు’ను నమ్మొద్దు



రొద్దం మండలం కోగిరలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



రొళ్ల మండలం ఎం.రాయాపురంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం పట్టణంలోని తొమ్మిదో వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, నాయకులు



మడకశిరలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లేపాక్షి మండలం కొండూరులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు

- ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకర నారాయణ

రొళ్ల: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మాయ మాటలు నమ్మితే సమస్యలు కొని తెచ్చుకున్నట్లేనని టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే తిప్పేస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎం.రాయాపురం సచివాలయం ఆవరణలో ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సభ్యులు మాత్రమే చంద్రబాబు హయాంలో లబ్ధిపొందారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. రాబోయే ఎన్నికలకు జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు జత కట్టి నెరవేర్చలేని హామీలను ఇస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మె స్థితిలో లేరన్నారు. అనంతరం పార్టీ జెండాను నాయకులతో కలిసి ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నరసింహప్ప, ఎంపీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మడకశిర మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు దేవదాస్, మారేగౌడు, సోమశేఖర్, వైస్ సర్పంచ్ రవి, ఈఓఆర్డీ క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: గౌడనహళ్ళి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ పుట్టమ్మ, ఎంపీటీసీ ఆదిలక్ష్మమ్మ, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మండల కన్వీనర్ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, వైస్ ఎంపీపీ మూర్తి, మండల ఎస్సీ సెల్ నాయకులు జమ్మానిపల్లి మూర్తి, మాజీ ఎంపీపీ బజ్జప్ప, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణ, మండల బూత్ మేనేజర్ మంజునాథ్ కలసి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు.

మడకశిర: పట్టణంలోని 17వవార్డులో శుక్రవారం వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కౌన్సిలర్ నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, మాజీ కౌన్సిలర్ నారాయణప్ప, సచివాలయ కన్వీనర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: పిసి గిరి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ డీఎల్ యంజారే గౌడ్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ శివకుమార్,వైస్ ఎంపీపీ రత్నమ్మ, వైస్ సర్పంచ్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: కె.శివరం గ్రామ సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ మంజుల వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, జేసీఎస్ ఇంచార్జీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగళి: పీ బ్యాడగేర గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గాయంత్రి , జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప ,సింగిల్ విండో అధ్యక్షుడు జయరామప్ప,కో ఆప్షన్ సభ్యులు నాసిర్ తదితరులు వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు రూ.15.43 కోట్ల లబ్ధి చేకూరినట్లు నాయకులు తెలిపారు.

లేపాక్షి: మండలంలోని కొండూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శి వెంకటబాబ్జి, ఎంపిటిసి సభ్యుడు అశ్వత్థప్ప, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కోగిర గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి వ్యత్యాసం ఏమిటో ప్రజలకు వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు మెచ్చిన రీతిలో అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా వస్తేనే ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరుగుతుంన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచ్ రమాదేవి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీలో సర్పంచ్ సాపట్ల మణి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలో పేదల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాయకులు వివరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పరిగి: మరో మూడు దశాబ్దాల పాటూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొనసాగాలని తామంతా కోరుకుంటున్నట్లు మోదా గ్రామ పంచాయతీ ప్రజలు తెలిపారు. శుక్రవారం మండలంలోని మోదా గ్రామ సచివాలయ పరిధి-1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సచివాలయ పరిధిలో రూ.28 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని సర్పంచ్ అరుణ ఎంపీడీఓ సరస్వతి తెలిపారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, జేసీఎస్ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అంజి, శకుంతలమ్మ, నారాయణరెడ్డి, మారుతీరెడ్డి, చిక్కన్న, ఈఓఆర్డీ శ్రీధర్, సెక్రెటరీ ప్రభుదాస్ పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన

హిందూపురం: పేద మధ్య తరగతి ప్రజల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డు ఇన్‌చార్జి నాగరాజు అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ ఏబ్లాక్ కన్వీనర్ సాదిక్, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడి, నౌషాద్ ఆధ్వర్యంలో ‘ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే’ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నాలున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే డిస్‌ప్లే బోర్డును చైర్‌పర్సన్ ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 90 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు సోమశేఖర్, బాబు, వెంకటేష్‌రెడ్డి, చాంద్‌బాషా, కవిత, దాదు, బాను, ఫక్రుద్దీన్, ఆయూబ్, వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే హిందూపురం మండలం కిరికెర పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ భాగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము, ఎంపీడీఓ నరేంద్ర, జేసీఎస్ కన్వీనర్ గిరి, ఎంపీటీసీ కవిత, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్

హిందూపురం టౌన్: ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వాస్పత్రిలో ఎయిడ్స్ బాధితులకు హిందూ, ముస్లింలు సంయుక్తంగా సేవా కార్యక్రమాన్ని ముస్లీం నగారా అధ్యక్షుడు ఉమర్‌ఫారూక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి హాజరై మాట్లాడారు. ఎయిడ్స్ బాధితులు భయం వీడి సామాన్యుల తరహాలో ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఎయిడ్స్ బాధితులు మందుల కోసం అనంతపురంలోని ఏఆర్టీ సెంటర్‌కు వెళ్లాల్సి వస్తోందని న్యాయమూర్తికి వివరించారు. ఆయన స్పందిస్తూ లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే అధికారులతో చర్చించి న్యాయం చేస్తామన్నారు. అనంతరం దాతలు అఖిలభారత పట్టు చేనేత సంఘం గౌరవాధ్యక్షుడు ఏసీ నాగరాజు, అబ్దుల్ సలామ్, సాధుచెట్టి సంఘం అధ్యక్షుడు జేఈ వెంకటస్వామి, నిసార్, ఫైరోజ్, రఫిక్, సాధిక్, అజమతుల్లా ఖాన్, ముజ్జు, అమీర్, నరేంద్ర తదితరుల సహకారంతో ఎయిడ్స్ బాధితులకు దుస్తులు, బెడ్‌షీట్లు, నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సేవా కర్తలకు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో ఏపీపీ ఇందాద్, ఎస్ఐ హరూన్ బాష, ఆర్ఎంఓ రుక్మిణమ్మ, ఐసీటీసీ కౌన్సిలర్ బాబు, నవీన్ కుమార్, మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రి నుంచి ర్యాలీ నిర్వహించారు.

లేపాక్షి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వైద్యసిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పాడ్డారు. డాక్టర్ వెంకటచిరంజీవి, జోనల్ సూపర్ వైజర్ వెంకట్ , పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ను తరిమికొడదాం

మడకశిర: సమష్టి కృషితో ఎయిడ్స్‌ను తరిమికొడదామని వక్తలు పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని మడకశిర ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ దివాకర్ ప్రారంభించారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ బదిరీష్, మేనేజర్ అశ్వత్థనారాయణ, డాక్టర్ సాహిత్య, వరలక్ష్మి, మంజుల, ఐసీటీసీ కౌన్సిలర్ నరసింహులు, ఎస్ఎస్ఎస్ పీఓ శ్రీనివాస్, ఐసీటీసీ ఎల్‌టీ అరుణ్‌కుమార్, మూర్తి, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

పావగడ: స్థానిక ఆరోగ్య కేంద్రం, హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని బ్రాహ్మణ వీధి ఉపకేంద్రం పరిధి లోని పాత నీటి ట్యాంకర్ వీధి వద్ద ఉన్న అంగనవాడి కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారిణి మంజమ్మ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ ప్రబలే విధానం, నివారణ చర్యలను వివరించారు. హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశి కిరణ్, ఆరోగ్య శాఖ సిబ్బం పాల్గొన్నారు.

గోరంట్ల: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ శృతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఎచ్ఓ రమణ పాల్గొన్నారు.

పరిగి: మండల కేంద్రంలోని ఇండియన్స్ డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమలో శుక్రవారం ఎయిడ్స్ డే నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాప్తి, నియంత్రణ, నివారణ తదితర చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ యాస్మిన్, ఏజీఎం మహేష్, హెచ్ఆర్ఎంలు గంగాధర్, జాఫర్ పాల్గొన్నారు.

సామాజిక బస్సుయాత్ర విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: మడకశిరలో ఈనెల 7న జరిగే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి కోరారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మట్లాడుతూ బస్సుయాత్రను నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉషశ్రీచరణ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నారాయణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాలోని ముఖ్య నాయకులు సభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ఘనత వైఎస్‌జగన్ దేనని తెలిపారు. సాధికార బస్సుయాత్రకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.

కూరగాయల మార్కెట్ షెడ్లు ప్రారంభం



పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి, వైస్ చైర్మన్ జబీవుల్లా

హిందూపురం: స్థానిక వైఎస్సార్ పరిగి బస్టాండు వద్ద నిర్మించిన నూతన కాయగూరల హోల్‌సెల్ వ్యాపారుల షెడ్లను శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ జబివుల్లా, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉన్న మార్కెట్‌లోని వ్యాపారులకు హోల్‌సెల్‌గా కాయగూరలు విక్రయాలు దగ్గర ఉండాలని షెడ్లను నిర్మింపజేశామన్నారు. హోల్‌సెల్ వ్యాపారులు, కాయగూరల వ్యాపారులు సంయుక్తంగా ప్రజలకు అందుబాటులో సౌకర్యంగా ఉండాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజల ఇబ్బందులు, మార్కెట్ వ్యాపారుల ఇక్కట్లు పరిష్కరించామన్నారు. అంతకుమందు సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆసీఫ్‌వుల్లా, మల్లికార్జునగౌడ్, గిరి, నాయకులు మహేష్, దాదు, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి,ఆర్‌కే ఖలీల్, మస్తాన్, జామియా ముత్తవల్లి నూరుల్లా, మాజీ ముతవల్లి కలీముల్లా, మార్కెట్ అసోసియేషన్ వ్యాపారులు చాంద్‌బాషా, షాన్వాజ్, మంజునాథ్, బాల, రహీం, జాకీర్, నసురుల్లా, అప్సర్, నాగిరెడ్డి, వినయ్ జామియా మసీద్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కంపచెట్ల తొలగింపు

రొద్దం: మండల పరిధిలోని రెడ్డిపల్లి చెరువు కట్టపై ఇరువైపులా పెరిగిన కంపచెట్ల తొలగింపునకు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ శుక్రవారం చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల క్రితం హిందూపురం వైపు నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తండ్రీ, కూతురు మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రమాదాల నియంత్రణలో భాగంగా కంప చెట్లను జేసీబీతో తొలగించినట్లు ఎంపీడీఓ తెలిపారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

మడకశిరరూరల్: పాపసానిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పీఆర్ చంద్రశేఖర్‌రెడ్డి (85) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారని కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన మృతితో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

నేడు జాబ్‌మేళా

హిందూపురం టౌన్: స్థానిక బాలాజీ డిగ్రీ కళాశాలలో రిలయన్స్ జియో మార్ట్ ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీరభద్రప్ప శుక్రవారం తెలిపారు. జియో మార్ట్‌లో వివిధ స్థాయిలలో పనిచేయడానికి ఉత్సాహవంతులైన నిరుద్యోగ యువతీ, యువకులు శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకూ జరిగే ఇంటర్వ్యూకు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు. ఎస్ఎస్‌సీ పాస్ లేదా ఫెయిల్, డిగ్రీ పాస్ లేదా ఫెయిలైన వారు అర్హులని, నెలకు రూ.13 వేలు వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉంటుందన్నారు.

నేడు ‘ప్రజావేదిక’

పరిగి: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిపై శనివారం మండల స్థాయిలో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఏపీఓ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రజావేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

వచ్చే నెలలో రెండో విడత ‘జగనన్న ఆరోగ్య సురక్ష’

మడకశిర: వచ్చే నెలలో నియోజకవర్గంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి తెలిపారు. ఆమె శుక్రవారం మడకశిరలోని ఎంపీహెచ్ఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.

నిబంధనల మేరకు రేషన్ అందించాలి

పెనుకొండరూరల్: నిబంధనల మేరకు ఎండీయూ ఆపరేటర్లు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించాలని సబ్ కలెక్టర్ కార్తీక్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని కొండంపల్లి గ్రామంలో ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ ప్రభావతి పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విచారణ చేయించండి

హిందూపురం టౌన్: కొటిపికి చెందిన నాగరాజు హత్య కేసులో నిష్పక్షపాతంగా ఉన్నతాధికారులతో విచారణ చేపట్టాలని బంధువులు, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సీఐటీయూ నాయకుడు రాము, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పార్వతమ్మ, మృతుడి బంధువులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాగరాజు హత్య కేసులో స్థానిక పోలీసులు, తహసీల్దార్ నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. పంచనామా జరిగి 11 రోజులు గడిచినా మృతదేహం నుంచి సేకరించిన శ్యాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపలేదన్నారు. అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారన్నారు. హత్యను రెవెన్యూ, పోలీసు అధికారులు సాధారణ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. హత్యపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని, లేని పక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు నారాయణప్ప, గంగమ్మ, సోమయ్య, బాలయ్య, కవిత, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో రహదారి నిర్మాణం



భూమిపూజ చేస్తున్న నాయకులు

పెనుకొండ రూరల్: మండలంలోని వెంకటగిరి పాళ్యం శుక్రవారం దుద్దేబండ గ్రామం నుంచి చంద్రగిరి వరకూ దాదాపు కిలోమీటరు సీసీ రోడ్డు నిర్మాణానికి నాయకులు భూమిపూజ చేశారు. ఇందు కోసం ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రామ్మెహన్ రెడ్డి, ఆదినారాయణ, పురుషోత్తంరెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మడకశిర మండల కమిటీ ఎన్నిక

మడకశిర: పట్టణంలోని కేపీ పాఠశాలలో శుక్రవారం యూటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు.యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న,మాజీ జిల్లా కార్యదర్శి నరసింహప్ప ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మాలింగప్ప,గౌరవాధ్యక్షుడిగా నరసింహమూర్తి, సహ అధ్యక్షులుగా ఓబన్న, సుదర్శన్, మహిళా ఉపాధ్యక్షులుగా గిరిజమ్మ, నాగరత్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా జోగప్ప, కోశాధికారిగా ఈశ్వరప్ప, జిల్లా కౌన్సిలర్లుగా రమేష్‌బాబు, రంగయ్య, నంజప్ప, నరసింహరాజు, హనుమంతరాయ, రామాంజప్ప, సూర్యప్రకాశ్, సిద్ధార్థ, కార్యదర్శులుగా సురేష్, రంగనాథ్, వెంకటరమణ, కుళ్లాయప్ప, దత్తు, వేద, వెంకటేశ్, నారాయణస్వామి, చంద్రకళ, శైలజ,భారతి, శివన్న తదితరులు ఎన్నుకున్నారు.

శానిటేషన్ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి



పారిశుధ్య నిర్వహణ, సిబ్బంది హాజరును పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

హిందూపురం: పట్టణంలోని అన్ని వార్డుల్లో శానిటేషన్ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. శనివారం శానిటేషన్ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వార్డుల్లో శానిటేషన్ కార్యదర్శులు ఉదయం, సాయంత్రం వంద ఇళ్లకు వెళ్లి పారిశుధ్య నిర్వాహణ పట్ల ప్రజల అభిప్రాయాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు, శాటిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.మున్సిపాల్టీ పరిధిలో ఇళ్లు, భవనాల నిర్మాణాలకు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందేలా చూడాలని లైసెన్స్ టెక్నికల్ సభ్యులకు సూచించారు. అంతకుముందు తెల్లవారుజామున పట్టణంలోని 1,2,3 డివిజన్లలో ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మస్టర్ పరిశీలించారు. అడ్మిన్ కార్యదర్శుల సమన్వయంతో పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ఆదేశించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

లేపాక్షి: మండలంలోని పులమతి పంచాయతీ పరిధిలోని ఎస్ఆర్ఎంయూ కాలనీలో శుక్రవారం ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామపెద్దలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు అశ్వత్తనారాయణ, జయరాం, నరసప్ప, నారాయణప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోండి

అగళి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 15 నుంచి జరిగే క్రీడాపోటీలకు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రవిప్రసాద్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

రోడ్డు దుస్థితిపై ఎమ్మెల్యేకు వినతి

పావగడ: పోలేనహళ్ళి ప్రధాన తారు రోడ్డు మోకాలు లోతు గుంతలు పడి పూర్తిగా దెబ్బతినడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామ యువకులు పీఎస్ శాంతకుమార్, ఓంకార్, నాగరాజు, పిసి నాగేంద్రయ్య శుక్రవారం ఎమ్మెల్యే వెంకటేశ్ దృష్టి కి తీసుకెళ్లారు. ఒక్క సారి మా గ్రామం రోడ్డు దుస్థితి ని చూడాలని విన్న వించుకున్నారు. వెంటనే రోడ్డు మరమ్మతు చేయించాలని కోరారు.